



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

10-3-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 188

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# యుద్ధంపై ముందుకే!

## పరస్పర దాడులు మరింత ఉధృతం.. ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా..

- కొత్త సుప్రీంలీడర్‌ను ఎన్నుకున్న ఇరాన
- ఇజ్రాయెల్, గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు పెంపు
- మరో ఆరు నెలలు యుద్ధం చేయగలం
- ఇకపై అత్యాధునిక దీర్ఘశ్రేణి క్షిపణులతో దాడి చేస్తాం: ఇరాన రెవెల్యూషనరీ గార్డ్స్ ప్రకటన
- ఇరానలోని కీలక ప్రాంతాలపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్, అమెరికా సేనలు
- ఐఆర్‌జీసీ డ్రోన్ల ప్రధాన స్థావరం ధ్వంసం!
- ఇరాన ఆయిల్ డిపోలపై దాడుల పట్ల
- ఇజ్రాయెల్‌కు అమెరికా చీవాట్లు
- ఇరానే దాడి చేసిందన్న ట్రంప్ వ్యాఖ్యలు అవాస్తవం




2లో

ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో )

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు ఇప్పట్లో తొలగిపోయేలా కనిపించడం లేదు. ఇరానపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇజ్రాయెల్‌పై, గల్ఫ్‌లోని చమురు రిఫైనరీలు, అమెరికా స్థావరాలపై ఇరాన క్షిపణి, డ్రోన దాడులు కొనసాగుతున్నాయి. తన ప్రమేయం లేకుండా ఇరాన కొత్త సుప్రీంలీడర్‌ను ఎన్నుకుంటే ఊరుకోబోన్న ట్రంప్ హెచ్చరికలు, కొత్త లీడర్‌ను నేరుగా టార్గెట్ చేస్తామన్న ఇజ్రాయెల్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. ఇరాన నాయకత్వం కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తాబా ఖమేనీని ఎన్నుకుంది. యుద్ధంలో ఏ మాత్రం వెనక్కి తగ్గేది లేదని సంకేతాలు ఇచ్చింది. మరో ఆరు నెలలు యుద్ధం చేయగలమని ఇరాన రెవెల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. మరోవైపు ఇరానపై దాడులు మరింత తీవ్రం చేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సన్నాహాలు చేస్తున్నట్టు అమెరికా రక్షణ వర్గాలు సోమవారం వెల్లడించాయి.

### ఆగని క్షిపణి, డ్రోన దాడులు

సోమవారం తెల్లవారుజామున ఇరాన చేసిన డ్రోన దాడిలో సిత్రా ప్రాంతంలో 32 మంది గాయపడ్డారని బహ్రెయిన ఆరోగ్య శాఖ తెలిపింది.



# ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

- సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు
- ప్రజలకు మిారున్నారనే ధైర్యం ఇందుకు కారణం
- నేరాల తీరు మారి..సైబర్ క్రైమ్ పెరిగింది
- నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి
- పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామోతెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు.

2లో

# కవితకు మళ్లీ నోటీసులు!

- లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..
- కవిత సహా 23 మందికి నోటీసులు



# ఆ ఇద్దరిపై వేటు తప్పదా?





2లో

- దానం నాగేందర్, కడియం శ్రీహరి మెడలపై కత్తి?
- ఎమ్మెల్యేలుగా అనర్హతకు గురయ్యే అవకాశాలు
- తీర్పు రిజర్వు చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్



# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

### రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు

న్యూఢిల్లీ,మార్చి: దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

# ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

- ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా
- దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు

**లెబనాన్, ప్రభాత సూర్య :** ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది.







2లో

2లో

# రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

- రాజ్యసభ సభ్యులుగా తెలంగాణ నుంచి ఎన్నికైన వేం, అభిషేక్ సింఘ్వీ
- ఇద్దరికీ ధృవపత్రాలు అందించిన రిటర్నింగ్ అధికారి
- సమస్యలను పరిష్కరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్న వేం నరేందర్

# రామగుండం ప్రాజెక్టుకు పీపీఏ చేయాలి

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- ఎన్టీపీసీ రెండో దశ విద్యుత్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వాలని సూచన
- బొగ్గు సమీకరణకు సంస్థకు స్వేచ్ఛ కల్పించాలని విజ్ఞప్తి
- రాష్ట్ర విద్యుత్ అవసరాల దృష్ట్యా ముందడుగు వేయాలని లేఖ



# యుద్ధంపై ముందుకే!



(మొదటి పేజీ తరువాయి)

క్షతగాత్రుల్లో రెండు నెలల చిన్నారి, ఏడెనిమిదేళ్ల ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని.. నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించింది. దాడులు మొదలైనప్పటి నుంచి ఇరాన ప్రయోగించిన 95 క్షిపణులు, 164 డ్రోన్లను అడ్డుకుని ధ్వంసం చేశామని తెలిపింది. ఇక తమ చమురు రిఫైనరీపై ఇరాన డ్రోన దాడి నేపథ్యంలో.. చమురు సరఫరా కోసం ఇప్పటికే కుదుర్చుకున్న ఒప్పందాలను నిలిపివేస్తున్నట్టు బహ్రెయిన జాతీయ చమురు సంస్థ ప్రకటించింది. సౌదీ అరేబియాలోని స్థావరంపై ఇరాన క్షిపణి దాడిలో గాయపడిన తమ సైనికుడు ఒకరు సోమవారం మృతిచెందినట్టు అమెరికా ప్రకటించింది. ఇక అరబ్ గల్ఫ్ దేశాలపై ఇరాన ఇలాగే దాడులు కొనసాగిస్తే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సౌదీ అరేబియా హెచ్చరించింది. మరోవైపు లెబనానలో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఆ దాడుల్లో ఇప్పటివరకు 486 మంది మృతిచెందారని, 1,313 మంది గాయపడ్డారని లెబనాన ఆరోగ్యశాఖ సోమవారం ప్రకటించింది.

**ఇజ్రాయెల్‌లో భారతీయుడికి గాయాలు**

ఇజ్రాయెల్‌పై ఇరాన క్షిపణి దాడుల్లో ఒక భారతీయుడికి తీవ్రగాయాలయ్యాయి. ఇరాన క్షిపణి శకలం ఆ వ్యక్తి మెడలో గుచ్చుకుందని, వెంటనే టెల్ అవీవ్‌లోని ఇచిలోవ్ ఆస్పత్రికి తరలించి సుదీర్ఘ శస్త్రచికిత్స చేశామని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. కాగా, సౌదీలోని అల్ ఖర్జ్ ప్రాంతంలో ఆదివారం జరిగిన ఇరాన క్షిపణి దాడిలో ఇద్దరు మృతిచెందిన సంగతి తెలిసిందే. అందులో ఒకరు భారతీయుడు, మరొకరు బంగ్లాదేశీ అని అధికారులు తొలుత పేర్కొన్నారు. కానీ ఇద్దరు మృతులు కూడా బంగ్లాదేశీలేనని గుర్తించినట్టు సోమవారం వెల్లడించారు.

**మరో ఆరు నెలలు తీవ్ర యుద్ధం చేయగలం: ఐఆర్‌జీసీ**

ప్రస్తుతం కొనసాగుతున్న స్థాయిలో తాము మరో ఆరు నెలల పాటు యుద్ధం చేయగలమని ఇరాన రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. దీనికి సంబంధించి ఐఆర్‌జీసీ ప్రతినిధి అలీ మొహమ్మద్ నైనీ మాట్లాడిన దృశ్యాలను ఇరాన టీవీ ప్రసారం చేసింది. ఇప్పటివరకు తాము మొదటి, రెండో జనరేషన క్షిపణులను మాత్రమే ప్రయోగించామని.. ఇక ముందు అత్యాధునిక దీర్ఘశ్రేణి క్షిపణులతో దాడులు చేస్తామని మొహమ్మద్ నైనీ ఇజ్రాయెల్, అమెరికాలను హెచ్చరించారు.

**యుద్ధం ఆగే వరకు హోర్ముజ్ భద్రం కాదు**

కాగా ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం కొనసాగుతున్నంత కాలం హోర్ముజ్ జల సంధిలో భద్రతను పునరుద్ధరించడం సాధ్యం కాదని ఇరాన సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ అలీ లరిజని స్పష్టం చేశారు. హోర్ముజ్ జలసంధిలో రాకపోకలను పునరుద్ధరించేలా ఫ్రాన్స, మిత్రదేశాలు కలిసి అంతర్జాతీయ రక్షణాత్మక మిషనను చేపట్టేందుకు సిద్ధమవుతున్నాయని ఫ్రాన్స అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మేక్రాన చేసిన వ్యాఖ్యలపై అలీ లరిజని ఇలా స్పందించారు.

## ఇజ్రాయెల్‌కు అమెరికా చీవాట్లు!

ఇరానలోని ఇంధన నిల్వ డిపోలపై ఇజ్రాయెల్ దాడులను అమెరికా తప్పుపట్టింది. ఆ పని సరికాదంటూ చీవాట్లు పెట్టింది. అమెరికా రక్షణ శాఖ అధికారులను ఉటంకిస్తూ యాక్సియోస్ దీనిపై కథనం ప్రచురించింది. ఇరానపై దాడులు మొదలుపెట్టిన తర్వాత ఈ రెండు మిత్రదేశాల మధ్య ఒక అంశంపై ఇలా పొరపొచ్చాలు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇరాన రాజధాని టెహ్రానతోపాటు సమీప ప్రాంతాల్లోని 30 పెట్రోల్, ఇతర చమురు ఉత్పత్తుల నిల్వ డిపోలపై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసిన విషయం తెలిసిందే. పెట్రోలియం ఉత్పత్తులన్నీ అంటుకుని భారీగా మంటలు చెలరేగాయి. విషవాయువులతో కూడిన దట్టమైన నల్లటి పొగలు టెహ్రానను కమ్మేశాయి. ఆయా ప్రాంతాల్లోని ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని, సల్ఫర్ డయాక్సైడ్‌తో కూడిన పొగల కారణంగా యాసిడ్ వర్షం పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు కూడా. మరోవైపు ఇంధన నిల్వలపై దాడులపై తీవ్ర ఆందోళన కూడా వ్యక్తమైంది. నిజానికి ఇంధన డిపోలపై దాడికి సంబంధించి అమెరికాకు ఇజ్రాయెల్ ముందే సమాచారమిచ్చినా.. ఇంత తీవ్రమైన స్థాయిలో విధ్వంసాన్ని ఊహించలేదని ఆ దేశ రక్షణ శాఖ అధికారి ఒకరు చెప్పినట్టు యాక్సియోస్ కథనం పేర్కొంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ తీరుపై అమెరికా అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. 'బుద్ధి ఉందా? ఇదేం పిచ్చిపని' అనే స్థాయిలో సందేశం పంపినట్టు వెల్లడించింది. "ఇంధన డిపోలపై దాడులు అధ్యక్షుడికి నచ్చలేదు. ఆయన ఆయిల్‌ను కాపాడాలనుకుంటున్నారు. కాల్చేయాలని కోరుకోవడం లేదు. ఆ మంటలు ప్రజలకు పెరిగిన పెట్రోలియం ధరలను గుర్తు చేస్తాయని అధ్యక్షుడు స్పష్టం చేశారు.." అని ట్రంప్ సలహాదారు ఒకరు వెల్లడించారని యాక్సియోస్ తెలిపింది. దీనిపై ఇజ్రాయెల్, అమెరికా రక్షణ వర్గాలు అధికారికంగా స్పందించడానికి నిరాకరించాయని వెల్లడించింది.



## ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పోలీస్ అకాడమిలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చున్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు.

దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు. అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేమని గుర్తు చేశారు. రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు. అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చుని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి వచ్చిన సిఎంకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఆ ఇద్దరిపై వేటు తప్పదా?

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ లో ఎట్టకేలకు తీర్పు రిజర్వు అయింది. ఈ కేసులో ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ ఇచ్చారు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి విషయంలో మాత్రం ఇంకా తీర్పు ఇవ్వలేదు. ఇప్పటికే రెండు సార్లు వీరిని విచారించిన స్పీకర్.. ఎట్టకేలకు తీర్పును రిజర్వు చేశారు. అతి త్వరలోనే తన తీర్పును వెల్లడించబోతున్నట్టు తెలుస్తోంది. అయితే వీరిద్దరికి సంబంధించిన తీర్పును ఒకేసారి వెల్లడించే అవకాశం ఉంది. చూస్తుంటే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేటు తప్పేలా లేదనిపిస్తోంది. ఎందుకంటే వీరిద్దరి వ్యవహారం లీగల్ గా చాలా సమస్యలు తీసుకువస్తున్నట్టు తెలుస్తోంది. దానం నాగేందర్ స్వయంగా కాంగ్రెస్ బీఫాం మీద ఎంపీగా పోటీ చేశారు. ఇక కడియం శ్రీహరి తన కూతురు కోసం వరంగల్ లో ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ లెక్కన వీరిద్దరూ పార్టీ మారినట్టు ప్రత్యక్ష సాక్ష్యాలు ఎన్నో కనిపిస్తున్నాయి.

### రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపిస్తానని రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ తరపున రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇద్దరికీ రిటర్నింగ్ అధికారి ధృవపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తానని అన్నారు.

## రామగుండం ప్రాజెక్టుకు పీపీఏ చేయాలి

(మిగతా 2వ పేజీలో)

హైదరాబాద్: రామగుండంలో ఎన్టీపీసీ రెండో దశలో నిర్మించనున్న థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి సూచించారు. ప్రాజెక్టు కోసం అవసరమైన బొగ్గు సమీకరణకు ఎన్టీపీసీకి తగిన స్వేచ్ఛ ఇవ్వాలని కూడా ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రికి లేఖ రాశారు. రామగుండంలో ఎన్టీపీసీ ఏర్పాటు చేసిన మొదటి దశ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023లో దేశానికి అంకితం చేశారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. రూ.12 వేల కోట్ల వ్యయంతో అల్ట్రా సూపర్ క్రిటికల్ సాంకేతికతతో నిర్మించిన రెండు యూనిట్లు (2ఐ800 మెగావాట్లు) ప్రస్తుతం పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పుడా ప్రాజెక్టు రెండో దశలో భాగంగా మరో మూడు యూనిట్లు (3ఐ800 మెగావాట్లు) నిర్మించేందుకు ఎన్టీపీసీ చర్యలు చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 85 శాతం తెలంగాణకే సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఇటీవల గరిష్ఠ స్థాయికి చేరిందని, ఈ నెల 3న 18,139 మెగావాట్ల వినియోగం నమోదైందని తెలిపారు. భవిష్యత్తులో డిమాండ్ మరింత పెరగనున్న నేపథ్యంలో రాష్ట్రం కొత్త విద్యుత్ వనరులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో కూడా గ్రిడ్ స్థిరత్వం కోసం రాష్ట్రంలో 5,000 నుంచి 6,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందని ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ లక్ష మెగావాట్లకు చేరవచ్చని కూడా వివరించారు. అత్యాధునిక సాంకేతికతతో తక్కువ ఖర్చులో విద్యుత్ ఉత్పత్తి చేయడంలో ఎన్టీపీసీకి విశేష అనుభవం ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. రామగుండం రెండో దశ ప్రాజెక్టుకు అవసరమైన బొగ్గు సమీకరణకు సంస్థకు స్వేచ్ఛ ఇస్తే తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్ అందించగలదని పేర్కొన్నారు. అందువల్ల ఈ ప్రాజెక్టుకు పీపీఏ చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని, రామగుండం థర్మల్ ప్రాజెక్టుకు సహకరించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.

## కవితకు మళ్లీ నోటీసులు!

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిందితులకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు ఊరట కలిగిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో పాటు మొత్తం 23 మందిపై సీబీఐ అభియోగాలను డిశ్చార్జ్ చేస్తూ వారికి ఊరట కలిగించడం తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితులకు అనుకూలంగా రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కేసు విచారణలో భాగంగా నిందితులపై ఉన్న అభియోగాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, కింది కోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వాలని సీబీఐ కోరింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు, నిందితులు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కాం కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లలోని కొన్ని అంశాలపై స్పష్టత లేదని, సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. కొందరు నిందితులు తమపై ఉన్న కేసులను కొట్టివేయాలని (డిశ్చార్జ్) కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు సానుకూలంగా స్పందించింది. కేవలం ఆరోపణలతో కేసు దర్యాప్తు జరిగిందని, తగినన్ని ప్రాథమిక ఆధారాలు లేకుండా నిందితులను ఎక్కువ కాలం జైల్లో ఉంచడం లేదా విచారణను సాగదీయడం సరికాదని కోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే 23 మంది నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ వారి లిక్కర్ పాలసీ కేసు నుంచి విముక్తి కల్పించింది. సీబీఐ ఇప్పుడు ఈ అంశాలన్నింటినీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తోంది. ఆప్ ప్రభుత్వం హయాంలో జరిగిన లిక్కర్ పాలసీ స్కామ్‌లో భారీగా ముడుపులు చేతులు మారాయని, దీని వెనుక ఉన్న 'సౌత్ గ్రూప్', ఇతర రాజకీయ నేతల ప్రమేయాన్ని నిరూపించడానికి మరింత లోతుగా దర్యాప్తు జరగాలని సీబీఐ వాదిస్తోంది. ఈ కేసు తదుపరి విచారణ మార్చి 16కు ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది.

## సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు ర్గి÷నైరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవరసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## ఇరాన్ కొత్త సుప్రీంగా మొజ్తబా

మరోవైపు ఇరాన్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై అమెరికా, ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడుల కారణంగా వెలువడుతున్న పొగలు పర్యావరణానికి పెను ముప్పు అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ ఎంపిక కొలిక్కివచ్చింది. ఇరాన్‌లోని 88మంది మతగురువులతో కూడిన 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కొత్త సుప్రీం లీడర్‌గా ఖమేనీ కుమారుడు మొజ్తబాను ఎన్నుకుంది. ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అత్యంత రహస్య వ్యక్తిగా పేరొందిన మొజ్తబా ఖమేనీ, ఇరాన్ యుద్ధ వ్యూహంలో ఇప్పుడు కీలక పాత్ర పోషించనున్నారు. శక్తిమంతమైన రివల్యూషనరీ గార్డ్స్ ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తాయి. మొజ్తబా ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఏ ప్రభుత్వ పదవినీ చేపట్టలేదు. ఇరాన్? సుప్రీం లీడర్?గా మొజ్తబా ఖమేనీ ఎన్నిక కావడం పట్ల ఆ దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. అనేక మంది మద్దతుదారులు వీధుల్లోకి వచ్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 1969లో మషాద్ నగరంలో జన్మించిన మొజ్తబా, చిన్నతనం నుంచే తన తండ్రి షా పాలనను చూస్తూ పెరిగారు. ఇరాన్-ఇరాక్ యుద్ధంలో రివల్యూషనరీ గార్డ్స్ తరపున పోరాడారు.

# మేడారంలో నలంద డిగ్రీ విద్యార్థులు

**చౌటుప్పల్, మార్చి09(ప్రభాత సూర్య):** రాజుల అధిక శిస్తుకు వ్యతిరేకంగా, తిరుగుబాటు చేసి, గిరిజనుల ఆత్మాభిమానాన్ని చాటుతూ పోరులోనే నేలకొరిగిన వీరవనితలు మేడారం సమ్మక్క ,సారలమ్మల గద్దెలను నేడు నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు మేడారం ఎడ్యుకేషనల్ టూర్ కార్యక్రమం ద్వారా సందర్శించారు. 12 వందల సం,, రాల అడవి బిడ్డల త్యాగాల చరిత్రను, వాళ్ళ అమరత్వపు జాడను నేటి తరం విద్యార్థులకు తెలియజేయాలనే ఉదేశ్యంతో ఈ ఎడ్యుకేషనల్ టూర్ నిర్వహించామని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

మేడారం చరిత్రను తెలియజేసే ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాసనాలను, సమ్మక్క, సరలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల చరిత్రను, విద్యార్థులు ఆసక్తిదాయకంగా తెలుసుకున్నారు. చికలగుట్ట చరిత్రను, మేడారం అడవిని గూర్చి ప్రత్యక్షంగా సందర్శించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అట్లాగే కాకతీయులు తవ్వించిన లక్నవరం చెరువును సందర్శించి, దాని ప్రాధాన్యతను తెలుసుకుని, నీటిపారుదలకు కాకతీయుల ఇచ్చిన ప్రాముఖ్యతను, వారి గొలుసుకట్టు చెరువుల నిర్మాణాన్ని తెలుసుకొని ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. అట్లాగే కాకతీ



యులు నిర్మించిన ఐనవోలు మల్లన్న దేవాలయాన్ని సందర్శించారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన చారిత్రాత్మక ప్రాంతాలను పుస్తకాలల్లో మాత్రమే చదివాము. కానీ నేడు ప్రత్యక్షంగా ఈ ఎడ్యుకేషనల్ టూర్ ద్వారా తెలుసుకున్నామని విద్యార్థులు సంతోషంతో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ చిలువేరు దుర్గయ్య, డైరెక్టర్ కట్టెల లింగస్వామి అధ్యాపకులు కడగంచి రాములు, నాగలక్ష్మి, మహేష్, సువర్ణ, శ్రీదేవి, బాలరాజు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు, సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ మార్చి 9:-( ప్రభాత సూర్య):** వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజూరు. అనంతరం పలు సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై నా రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామన్నారు. అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత



విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నష్టపరిహారం చెల్లించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

**నల్గొండ ప్రభాత సూర్య:** సోమవారం గ్రీవెన్స్ లో భాగంగా మారుపాకుల యాదమ్మ భర్త కర్ణాకర్ రెడ్డి కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు గ్రామం చర్లగూడెం మండలం మర్రిగూడెం, జిల్లా నల్గొండ. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డిండి ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా మా గ్రామము పూర్తిగా ముంపుకు గురైంది, గత ప్రభుత్వం ప్రతి ఇంటికి నష్ట పరిహారం చెల్లించింది. కానీ నా యొక్క ఇంటి నెంబర్ 76 కలదు, కానీ ఇదే గ్రామమని చెప్పి మా యొక్క ఇంటి నెంబరు 76 ఎం రవీందర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి మా యొక్క ఇంటి నెంబరు అక్రమంగా వేసుకొని అక్రమ నష్టపరిహారం పొందారు ఇతను వలన నష్టపరహారం పొందలేకపోయాము ఈ యొక్క ఊరిలో ఇల్లు, భూమి,లేని వారికి అధికారుల తప్పిదము వలన ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయం నుండి అతనికి నష్టపరిహారం చెల్లించారు, కావున మా ఇంటి నెంబర్ వేసుకొని అక్రమంగా పరిహారం చెల్లించిన అధికారుల పైన, రవీందర్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలని, మా కుటుంబానికి ఈ ప్రభుత్వంలో విచారించి మాకు నష్ట పరిహారం చెల్లించవలసిందిగా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.






## ఘనం స్వపరిపాలన దినోత్సవం

**సంస్థాన్ నారాయణపూరశీ, మార్చి09(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల గుజ్జ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థులు కలెక్టర్ గా ఎర్ర పూజితగా డిఈఒగా ఎర్ర రోహిత్ కుమార్ ఎంఈఓగా బొల్లెం కార్తీక్ చైర్మన్ గా ఎర్ర శ్రేయాన్ని ప్రధానోపాధ్యాయులు గా వస్కుల శ్యామ్ దీక్షిత్ భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయ రాములు మాట్లాడుతూ విద్యార్థులు అందరు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లి తండ్రులకు, సమాజానికి సేవ చేయాలని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర పారిజాత, ప్రధానోపాధ్యాయులు బోయ రాములు,ఉపాధ్యాయురాలు బి.మంజుల బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏర్పుల సావిత్రిమ్మ ఎర్ర రమణ, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల పది నుంచి ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలు

**మిర్యాలగూడ మార్చి 9:-( ప్రభాత సూర్య ):** రాష్ట్ర ప్రభుత్వశీ తరపున పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి ఏప్రిల్ 9 వరకు మిర్యాలగూడ మండలశీ లో అన్ని గ్రామాల్లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్టు తుంగపాడు, ఆలగడప పశు వైద్యాధికారులు డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్, డాక్టర్ నాయిని దుర్గారమాదేవిలు సోమవారం తెలిపారు. ఈ నెల రోజుల పాటు ప్రతి గ్రామంలో పశువులకు సంబంధించిన డీటెయిల్స్, ఫార్మర్స్ డీటెయిల్స్ ,ఇయర్ ట్యాగ్గింగ్ , ఆధార్ డిటైల్స్ , ఆన్లైన్ లో భారత్ పశుధన్ యాప్ లో నమోదు చేస్తామన్నారు. టీకాలు వేస్తామన్నారు.ఉదయం 7గంటల నుండి 11 గంటల వరకు టీకాలు వేస్తారన్నారు.పశుపోషకులు కార్యక్రమానికి సహకారం అందించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**నల్గొండ ప్రభాత సూర్య:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఒక్కరోజు స్వపరిపాలన కార్యక్రమాలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ అన్నారు. సోమవారం ఎస్. టి కాలనీ శేషమ్మ గూడెం ప్రాథమిక పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. అనంతరం ఉపాధ్యాయుల గా వ్యవహరించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ, ఉపాధ్యాయురాలు జి. మౌనిక అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మహిళా ఫ్లెక్సీలను చించిన అధికారులు..

## మియాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన....

**మియాపూర్ ప్రభాత సూర్య :** మహిళా దినోత్సవం రోజున మహిళలను అవమానపరిచేలా అధికారుల తీరుందంటూ సోమవారం మియాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మహిళా నేతలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టారు. మహిళా దినోత్సవం రోజున శుభాకాంక్షలు తెలుపుతూ వేసుకున్న ఫ్లెక్సీలను తొలగించడం ఏంటంటూ ప్రశ్నించారు. ఒక మహిళా అధికారి మహిళ దినోత్సవాన ఫ్లెక్సీలు తొలగించేలా ఇచ్చిన ఆదేశాల వెనుక ఉన్నది ఎవరంటూ ప్రశ్నించారు.మిగతా పార్టీల ఫ్లెక్సీలను అలాగే ఉంచి కేవలం బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం కక్ష సాధింపు చర్యలేనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తమ విధులు తాము నిర్వర్తించాలని, కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నియోజక వర్గంలో అనేక సమస్యలున్నాయని,



వాటిపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లెక్సీలా తొలగింపు పై మియాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న తమను పోలీసులు బలవంతంగా వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేయడమేంటి? ప్రజలకు నిరసనలు తెలిపే హక్కులు కూడా లేవా అంటూ ప్రశ్నించారు.కాంగ్రెస్ ఫ్లెక్సీలు అలాగే ఉంచుతారు, బీఆర్ఎస్ పార్టీవీ తొలగింపు పై అధికారులు సమాధానం చెప్పే వరకు నిరసన విరంపజేసేది లేదంటున్నారు. పోలీసులు అందరిని సమంగా చూడాలని, కాంగ్రెస్ కోసమే పని చేయొద్దని, అధికారం ఎవరి సొంతం కాదు, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం అంటూ హెచ్చరించారు. నిరసనలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, నాయకులు పారునంది శ్రీకాంత్, రోజా దేవి, నరేందర్ యాదవ్, కార్తీక్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం గ్యాస్ ధర పెంచడం విరమించుకోవాలి

**మిర్యాలగూడ మార్చి 9:- (ప్రభాత సూర్య):** వంటగ్యాస్ ధర కేంద్రం పెంచడాన్ని విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం వై. పద్మ అధ్యక్షతన సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పేద ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పట్ల అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని సామాన్య మానవుడు ఏమి కొనేటట్టు లేదు ఏం తినేటట్లు లేదన్న చందంగా నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు అదుపు చేయకుండా రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మొదటి సారి కొంతమందికి వచ్చాయని ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లు నిర్మాణం చేసుకొనుటకు చాలామంది ఎదురుచూస్తున్నారు, వెంటనే యుద్ధ ప్రాతిపదికపైన ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలన్నారు. మిర్యాలగూడ పట్టణానికి ఆనుకొని ఉన్న పందిళ్ళపల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తామని గత ప్రభుత్వం కొంత బడ్జెట్ శాంక్షన్ చేసిందన్నారు. ప్రభుత్వం మినీ ట్యాంక్ బండ్ విషయంలో చొరవ చూపి చెరువు చుట్టూ రోడ్డు నిర్మాణం చేయాలన్నారు గతంలో చెరువు చుట్టూ హద్దురాళ్లు బాధటం




జరిగిందని ఆ హద్దురాళ్లను చెరువుకు ఆనుకోని ఉన్న రైతులు పోక్లైన్ ద్వారా హద్దురాళ్లను తవ్వి చెరువు లోపటికి పాతినారన్నారు. వెంటనే మరల చెరువు చుట్టూ కొలతలు వేసి 40 సంవత్సరాల క్రితం చెరువు ఉన్నదో ఆ హద్దుల ద్వారా చెరువు చుట్టూ రింగ్ రోడ్డు వేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. అవసరమనుకుంటే హైడ్రా ద్వారా ఆక్రమించుకున్న చెరువును తొలగించాలన్నారు. యూరియాను ఆన్లైన్ ద్వారా బుకింగ్ యాప్ ను రద్దు చేసి నేరుగా అధికారుల ద్వారా రైతులకు యూరియా అందించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం మహిళా సమాఖ్య నాయకులు ఎర్రబోతు పద్మ ఎస్కే.షమీం, బంటు రాజేశ్వరి, గోగుల యాదగిరి, గువ్వల మట్టయ్య, సాలె జగన్, లక్ష్మమ్మ, సైదమ్మలు పాల్గొన్నారు.




## ఘనంగా ఓం ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సంఘ సేవకులు, వ్యాపార వేత్త రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ 70 వ జన్మదిన వేడుకలు చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ లోని వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఓం ప్రకాష్ గౌడ్ ను శాలువతో సత్కరించి వారి చే కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,తాంద్ర రాంచందర్ గౌడ్, రాజేష్ గౌడ్, మహేందర్ ముధిరాజ్,రాజు, జనార్ధన్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొనారు.

## ఘనంగా బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** జీహెచ్ఎంసీ పరిధి తుర్కయంజాల్ డివిజన్ ఎంఎం కుంట ఎన్ఎస్ఆర్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్పస్వామి ఆలయంలో కామరాతి దేవతల కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,మర్రి మహేందర్ రెడ్డి,కొషిక ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, సామ భీంరెడ్డి, కాకుమాను సునీల్, మెతరి దర్శన్,ఓర్సు శ్రీనివాస్, వెంకట్రావు,కుల పెద్దలు పెద్ద కురుమ వస్పరి మల్లేష్ కురుమ,సెల్వోజీ గుండ యాదగిరి కురుమ,కురుమ సంఘం అధ్యక్షుడు గొరిగె నర్సింహ కురుమ,కెంచ శ్రీకాంత్ కురుమ, కదారి వెంకటేష్ కురుమ,కొంగళ్ల శివయ్య కురుమ,గొరిగే బాబు కురుమ,పట్నం సాయిలు కురుమ, కోశిక నరసింహ కురుమ,బండ సురేష్ కురుమ,రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### సర్వేలు మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి,బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి

**నారాయణపురం,ప్రభాత సూర్య:** పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సర్వేలు మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి తెలిపారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిలివేరు యాదగిరి సహకారంతో ఏర్పాటు చేసిన 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ని పంపిణి కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరు అయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో మెలిగి జీవితం లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సిలివేరు యాదగిరి మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకుని ఇంత వరకు వచ్చానాని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థుల కు సహాయ సహకారం అందించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని అన్నారు. అదేవిదంగా 10 వ తరగతి లో అధిక మార్కులు సాధించిన విద్యార్థి కి రూ. 5వేలు, ద్వితీయ స్థానం లో నిలిచిన వారికీ రూ. 3 వేల ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు బోయ చందు, ఈసం శేఖర్, ఈసం గీతా రామ కృష్ణ, వీరమల్ల నరసింహ, బిఆర్ఎస్వి మునుగోడు ఇంచార్జి నలపరాజు రమేష్, మాజీ వార్డ్ సభ్యులు పగిళ్ల రవీందర్, సీనియర్ నాయకులు కట్టెల మల్లేష్,కట్టెల సత్యం,తెలుకుంట్ల సంజయ్, సుర్వి లింగ స్వామి,సికిలమెట్ల గణేష్,సిలువేరు శంకర్,సికిలమెట్ల రాజు,నాంపల్లి లింగ స్వామి, దుబ్బాక భరత్,సిలివేరు రఘుపతి,పగిళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు పరిశీలించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి:డోకూరు ప్రభాకర్ రెడ్డి

**నల్గొండ ప్రభాత సూర్య:** సోమవారం ప్రజావాణిలో భాగంగా రికార్డును పరిశీలించి న్యాయం చేయగలరని డోకూరి ప్రభాకర్ రెడ్డి కలెక్టర్కు వినతి పత్రం అందజేసి మీడియాతో మాట్లాడారు. నా భూమి ఎస్ఎల్బీసీ సమీపంలో గల పండ్ల మార్కెట్ ఎదురుగా సర్వేనెంబర్ 494 /ఊ లో గల మూడు ఎకరాలు భూమిని మా మామ కట్ట రామచంద్ర రెడ్డి 1982లో దానిపట్టే దారు అయినా అబ్దుల్ కరీం వద్ద అయిదు ఎకరాలు కొనుగోలు చేశాము. మా తండ్రి అయిన రామ నర్సింహారెడ్డి మూడెకరాల భూమిని 1995 సంవత్సరంలో కట్ట రామచంద్రారెడ్డి నుండి కొనుగోలు చేసినారు మా తండ్రి మరణం తరం ఆ మూడు ఎకరాల భూమి నా పేరు మీద అయినది జేరిపోతుల కమలమ్మ ఆమె సర్వే499 నెంబర్ లో ఎకరం భూమి కలదు ఆమె తన భూమిని అమ్ముకున్నది ఆ తరువాత ఇట్టి భూమి ఒక ఎకరం సర్వే నెంబర్ 494లో ఎలా వచ్చిందో రికార్డులో లేదు కమలమ్మ నుండి జెర్రిపోతుల కిరణ్ కుమార్ కు 20 గుంటల మరియు జెర్రిపోతుల ప్రవీణ్ కుమార్ కు 20 గుంటలు సర్వే నెంబర్ 494 లో పాసుబుక్ వచ్చింది ఇది ఎలా వచ్చిందో రికార్డు అమెండ్మెంట్ లో లేదు వారికి గల భూమి సర్వే నెంబర్ 494లో గల భూమిని కిరణ్ కుమార్ కాలెపురం మనీ చందర్ కు 20 గుంటల భూమిని అమ్మినాడు నా భూమిలోకి జారిపోతుల కిరణ్ కుమార్ మరియు కాలా లేపురం మనీ చందర్ ఇంకా ఇంకా 20 మంది మాఫియాగా ఏర్పడి నా భూమిలో అక్రమ ప్రవేశం చేసి నా భూమి పెన్సింగ్ కడీలు మరియు ఫెన్సింగ్ వైర్లు మరియు రేకులను జెసిబి సాయంతో ధ్వంసం చేశారు. దాని విలువ సుమారు రెండు లక్షలు ఉంటుంది నేను నా భూమి వద్దకు వెళ్లి వారిని భూమిలో ఎందుకు మీరు అకారణంగా నా పెన్సింగ్ ను కడిగిలను తొలగించారు అని అడగగా వారు నన్ను కూడా జెసిబి తో తొక్కించండి నలుగురు వ్యక్తులు గట్టిగా పట్టుకున్నారు, వారి నుండి తప్పించుకొని 100 కాల్ చేశాను పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చినాను వారిని పోలీసు లు పట్టుకొని కేసు నమోదు చేసినారు. కావున ఈ విషయంపై విచారించి రికార్డు పరిశీలించి నాకు న్యాయం చేయగలరని సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.


## విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి...

### మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి

### టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 09(ప్రభాత సూర్య ):** పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సర్వేలు మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి తెలిపారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిలివేరు యాదగిరి సహకారంతో ఏర్పాటు చేసిన 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ని పంపిణి కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరు అయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ.... విద్యార్థులు క్రమశిక్షణ తో మెలిగి జీవితం లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సిలివేరు యాదగిరి మాట్లాడు తూ... ఇదే పాఠశాలలో చదువుకుని ఇంత వరకు వచ్చానాని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థుల కు సహాయ సహకారం అందించ ˘డానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని అన్నారు. అదేవిదంగా 10 వ తరగతి లో అధిక మార్కులు సాధించిన విద్యార్థి కి రూ. 5వేలు, ద్వితీయ స్థానం లో నిలిచిన వారికీ రూ. 3 వేల ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు బోయ చందు, ఈసం శేఖర్, ఈసం గీతా రామ కృష్ణ, వీరమల్ల నరసింహ, బిఆర్ఎస్వి మునుగోడు ఇంచార్జి నలపరాజు రమేష్, మాజీ వార్డ్ సభ్యులు పగిళ్ల రవీందర్, సీనియర్ నాయకులు కట్టెల మల్లేష్, కట్టెల సత్యం,తెలుకుంట్ల సంజయ్, సుర్వి లింగ స్వామి, సికిలమెట్ల గణేష్, సిలువేరు శంకర్, సికిలమెట్ల రాజు, నాంపల్లి లింగ స్వామి, దుబ్బాక భరత్, సిలివేరు రఘుపతి, పగిళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## హఫీజ్ పేట్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి..

### కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలోహఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై ,హఫీజ్ పేట్ కార్యాలయం, ప్రజావాణిలో సోమవారం రోజు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ వద్ద కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ , తక్కువ సైజ్ మట్టి పైపులతో వేస్తున్న సందర్బంగా , డ్రైనేజ్ లైన్ సిమెంట్ పైపులతో 2 ఫీట్ల సైజ్ డ్రైనేజ్ లైన్ వెయ్యాలి అని తెలపడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ జనప్రియ అపార్ట్ మెంట్ ఐదవ ఫేస్, ఇంజనీర్ ఎంక్లేవ్ , హఫీజ్ పేట్ విలేజ్ , సాయి నగర్ , యూత్ కాలనీలో వివిధ ప్రధాన కూడలి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి అని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , బీజేపీ డివిజన్ కార్యదర్శి సుబ్బారావు , బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

**తుర్కపల్లి ,మార్చి 9 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆశ్రయం ఇన్నొవేషన్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుండి జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ జానీ అఫ్జన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి, ఉపాధ్యాయులు, ఆశయం ఇన్నోవేషన్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చీర్ల మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## మెస్ ఛార్జీలు పెంచాలని విజయవాడ ధర్నా చౌక్ లో పాల్గొన్న గోపి రజక

### బీసీ ల ధర్నాకు మద్దతు తెలిపిన కొంకటి లక్ష్మణ్, కొంకటి సంతోష్,సిహెచ్ బస్వరాజు

**విజయవాడ, మార్చి 09(ప్రభాత సూర్య):** విజయవాడ ధర్నా చౌక్ లో సోమవారం తెలంగాణ రాష్ట్రం తరపున ధర్నాలో పాల్గొన్న రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు ,బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్, కొంకటి సంతోష్ కుమార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస్వరాజు హాజరయ్యారు. బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఏ ఉద్యమం జరిగిన కలిసి పనిచేయాలని సూచిస్తూ మీరు విజయవాడలో ధర్నా చౌక్ లో “బీసీ హాస్టల్స్ విద్యార్థుల ఆకలి కేకలు” లకు సంపూర్ణ మద్దతు ఉంటుందని కొంకటి లక్ష్మణ్ అన్నారు. బీసీ హాస్టల్ లోని విద్యార్థుల హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని, శాస్వత భవనాలు కట్టాలని, కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలని, హాస్టల్ లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని న్యాయమైన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు అన్నారు.





# యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



**మియాపూర్ ప్రభాత సూర్య :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026 సందర్భంగా మియాపూర్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన నివాసితులు ఉత్సాహంగా హాజరయ్యారు. ముఖ్యంగా జేపీ నగర్, ప్రగతి ఎన్‌క్లేవ్, టీఎన్ నగర్, చిరంజీవి నగర్, ఆర్‌బీఆర్ కాలనీ, ఎస్ఆర్ ఎస్టేట్స్, సాయిరామ్ నగర్, శ్రీరంగపురం కాలనీ, అరవిందో కాలనీ, స్టాలిన్ నగర్, మయూరి నగర్, బీకే ఎన్‌క్లేవ్ మరియు నాగార్జున ఎన్‌క్లేవ్ ప్రాంతాల మహిళలు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీతం, రాజకీయాలు, ఆశా సేవలు, సామాజిక సేవ, బాలగోకుళం కార్యక్రమాలు, న్యాయ వృత్తి, ఫిట్‌నెస్ కోచింగ్, సోషల్ మీడియా, ఐటీ రంగం మరియు సమాజ సేవ వంటి విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది మహిళా ప్రతిభావంతులను శాలువాలతో సత్కరించి "మహిళా ప్రతిభా పురస్కారాలు" అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తమ ప్రతిభతో సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను అభినందిస్తూ, వారు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకి కాలనీ వాసులు అభినందించారు, ఈ సందర్భంగా అసోసియేషన్ మహిళలు మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ నిజమైన ప్రజా సేవకుడని ప్రశంసించారు. మహిళలకు గౌరవం, ప్రోత్సాహం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు , నివాసితులు ఎండి బాషా, భాస్కర్ రెడ్డి, లోకేష్, కేశవ్, ప్రసాద్, రమేష్, శంకర్, రాణి, కవిత, శశి తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీమతి యలమంచి నవ్యశ్రీ గారు మరియు టీమ్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యత మరియు సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో విజయవంతంగా ముగిసింది.

## సంస్థాన్ లో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

### గ్రామంలో మురికి కాలువలు, చెత్తాచెదారం శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి09(ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో వాడవాడలలో చెత్తాచెదారం, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అనేకముగా ఉన్నాయి. గ్రామం శుభ్రం కోసం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి ప్రైవేట్ సిబ్బందితో ప్రతి వార్డులో శుభ్రం చేపిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డులో ఇలాంటి చెత్తాచెదారం, మురికి కాలువలు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల కమ్మలు అనేక సమస్యలు ఉన్నందున ప్రైవేట్ సిబ్బందులు పెట్టి శుభ్రం చేపిస్తున్న ఈ ప్రోగ్రాం ఇంకా వారం రోజులపాటు కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగల బాలకృష్ణ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ నీళ్ల అనిత శంకర్, సభావత్ రఘు, సింగపంగా ప్రశాంతి రమేష్, రాచకొండ రమేష్, ఎర్రోళ్ల లింగస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ ల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



### ఐ సి డి ఎస్ డైరెక్టర్ శృతి ఓ జా



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 09:** అంగన్వాడీ ల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని ఐ సి డి ఎస్ డైరెక్టర్ శృతి ఓ జా అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రం ను సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని, బాలల సదనం సఖి కేంద్రాన్ని ఐ డి ఎస్ డైరెక్టర్ శృతి ఓ జా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కనీస సౌకర్యాలు, విద్యుత్, మరుగు దొడ్లు, త్రాగు నీరు తదితర సౌకర్యాలు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో100 శాతం ఉండటం పై సంతృప్తి వ్యక్తం చేశారు, జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్షించారు. డివి కేసుల స్థితి గతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసదనం నిర్మాణంపనులను పరిశీలించారు. 99 రోజుల్లో నిర్మాణం పనులను పూర్తి చేసే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. బాల సాధనాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. పిల్లల సంరక్షణ పిల్లలకు పోషకాహారం అందించి పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా పోషకాహారం సేవలను బలోపేతం చేయడం, అంగన్వాడిలలలో మౌలిక సదుపాయాలు పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ హేమా భార్గవి, ఐ సి డి ఎస్ సి డి పి ఓ లు సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 16 న జిల్లా కలెక్టరేట్‌ల ముందు మార్చ్ 23 న రాష్ట్ర లేబర్ కమిషనరేట్ ముందు ధర్నాలను జయప్రదం చేయాలి

### ఆర్.జనార్ధన్,ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**ఆలేరు మార్చి 8 ప్రభాత సూర్య :** బీజేపీ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు దేశ కార్మిక వర్గంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఇఫ్టూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ అన్నారు. సోమవారం రోజున రాజా పేట మండల కేంద్రంలో మార్చ్ 16,23 న జరిగే కలెక్టరేట్, హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నా పోస్టర్ లను శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు )ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ లను వచ్చే ఏప్రిల్ 1 నుండి మోడీ బీ జే పీ ప్రభుత్వం అమలుకు పూనుకున్నదని ఫలితంగా కార్మిక వర్గంభవిష్యత్, తమ జీవితాలు అంధకారం అవుతాయని ఈ విషయాన్ని బీ జే పీ ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. భారత కార్మిక వర్గంపై ఇంత కఠినంగా, దుర్మార్గంగా బీ జే పీ వ్యవహరించడం దారుణమని కార్మిక వర్గం మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకునేవరకు తీవ్రంగా పోరాడాలని, అందుకు ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు మేరకు మార్చ్ 16 న దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ల ముందు, మార్చ్ 23 న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరత్వం పొందిన షాహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి రోజున రాష్ట్ర లేబర్ కమిషనరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నాలను నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు బుగ్గ నరసింహులు, కోయ బాబు, గవ్వల బాలయ్య, బుగ్గ కొమురయ్య, దయ్యాల సిద్ధులు, బండి సిద్ధులు, యమ్మ బాలరాజు, ఎమ్మ బీరయ్య, దయ్యాల రవి, పుప్పాల మల్లయ్య, బైకని భిక్షపతి, మేక ఉపేందర్, కాలే నరసింహులు, కొజ్జిగ వీరయ్య, జూకంటి చంద్రయ్య, కొలిపాక బాలయ్య, బొద్దుల మహేష్, పి.కనకయ్య, యెర్రగోకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్ లో బస్సు ఢీకొట్టడంతో మహిళా మృతి



**మిర్యాలగూడ మార్చి 9:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ ఆర్టీసి బస్ స్టేషన్లో సోమవారం మహిళ ప్రయాణికులుపై బస్సు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించింది. దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు దేవరకొండ ప్లాట్ ఫామ్ వద్దకు వస్తు దానవత్ విజయ(41)ను ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించారు. మృతదేహన్ని పోస్టు మార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి గ్రామం జాటావత్ తండాకు చెందినది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ను కలిసిన: హత్నూర సర్పంచి నల్లోల్ల ఎల్లయ్య



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి09:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలకేంద్రం హత్నూర లో పటాన్చెరువు బస్సు రాత్రికి హాల్ట్ అయ్యేవిదంగా చూడాలని సర్పంచి నల్లోల్ల ఎల్లయ్య, ఉప సర్పంచి చెక్క మానస రవీందర్ గౌడ్, మాజీ ఎంపీ పి వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ రవికుమార్, మాజీ ఉప సర్పంచి మెరాజ్ సంగారెడ్డి ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. హత్నూర లో రాత్రికి బస్సు హాల్ట్ కావడం వల్ల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగస్తులకు, గ్రామస్తులు ఎక్కడైనా దూరప్రాంతాలకు వెళ్లి వచ్చేవారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ బస్సు గతంలో పటాన్చెరు నుండి చివరి బస్సు గా వచ్చి హత్నూలలో రాత్రి హాల్ట్ అయ్యేదని, ఇప్పుడు ఆ బస్సును రద్దు చేయడంతో బస్సు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై రీజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి హత్నూర లో రాత్రికి బస్సు హాల్ట్ అయ్యేవిదంగా చూస్తామని చెప్పారు.

## మహిళలను సన్మానిస్తున్న మున్సిపల్ అధికారులు ....



**ఆలేరు మార్చి 9 ప్రభాత సూర్య....:** ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిజన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి రంగంలో మహిళలు ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ కె .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్లు మరియు మహిళా పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధికి కీలకంగా పనిచేస్తున్నారని అభినందించారు. అనంతరం మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు కోమల్ల మౌనిక, వనరసి మరియమ్మ, బిజన కళ్యాణి మధు ,మల్లెల సరిత శ్రీకాంత్ ,జెట్ట నీరజ సిద్ధులు, యాట శివ, పాషికంటి సంపత్, జూకంటి సంపత్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు ,మరియు మహిళా పారిశుద్ధ్య కార్మికులు అలాగే పాసికంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ తోఫా కిట్స్ అందజేసిన బీర్ల ఐలయ్య, బండ్రు శోభారాణి, నవాబ్ షేక్ ఇబ్రహీం





**ఆలేరు,మార్చి09 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్స్‌లో బీర్ల ఫౌండేషన్, ఎన్ఎస్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, ఎన్ఎస్ఐ ఫౌండేషన్ చైర్మన్ నవాబ్ ఇబ్రహీం షేక్ పాల్గొని ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా బండ్రు శోభారాణి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనదని తెలిపారు. ఈ నెలలో ఉపవాసాలు, ప్రార్థనలు చేసి అల్లా కృప కోసం ప్రార్థించే పవిత్ర సమయమని పేర్కొన్నారు. ఆలేరు ప్రాంత ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన నవాబ్ ఇబ్రహీం షేక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆలేరు నియోజకవర్గంలో మరింతగా నిర్వహించాలని కోరారు. ముస్లిం సోదరులు చేసే ఉపవాసాలు, ప్రార్థనలలో తమపై కూడా అల్లా దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు.రంజాన్ పండుగను ముస్లిం కుటుంబాలు ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఎన్ఎస్ఐ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ తోఫా కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, వర్గాల ప్రజలు కలిసిమెలిసి సౌభ్రాతృత్వంతో జీవించడం గర్వకారణమని అన్నారు. ముస్లిం సోదరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి వర్గం ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడూ తమ సహకారం ఉంటుందని చెప్పారు. రంజాన్ పండుగ మన అందరిలో ప్రేమ, శాంతి, సేవాభావం పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరాసి మరియమ్మ మార్కు, మల్లెల సరిత శ్రీకాంత్, జెట్ట నిరజ సిద్ధులు, జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తునికి నల్ల పోచమ్మ తల్లి జాతరకు హాజరైన

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి09:** కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే సునీత రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు అమ్మవారి ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయుర్ ఆరోగ్యలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ తల్లిని కోరినట్లు తెలిపారు, వచ్చే వర్షాకాలం పుష్కలంగా వర్షాలు పడాలని అదే విధంగా రైతులు సంతోషంతో ఉండాలని ఆమె కోరారు, అనంతరం ఆలయ కార్యనిర్వహకులు ఎమ్మెల్యే సునీత రెడ్డి ని ఘనంగా సన్మానం చేశారు, ఆమె వెంట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ లో అద్దె చెల్లించని షాపులకు రెడ్ నోటీసు





**మిర్యాలగూడ, మార్చి 9:-( ప్రభాత సూర్య ):** మిర్యాలగూడ పట్టణం ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్ లో కొన్ని షాప్స్ కి రెడ్ నోటీసులు ఇచ్చమని మునిసిపల్ కమీషనర్ జిశ్రీనివాస్ సోమవారం రాత్రి తెలిపారు. న్నారు.. అదేవిధంగా షాప్ డోర్ నం.20-154 రూ.2,89,760/- సంవత్సరం 2012-13 నుండి 2025-26 వరకు, డోర్ నం.20-161 రూ.2,70,265లు సంవత్సరం2014-15 నుండి 2025-26 వరకు బకాయి ఉన్నందున షాపులను సీజ్ చేశామన్నారు.గత కొన్ని రోజులుగా ఎన్టీఆర్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్నటువంటి షాపులను కూడా సీజ్ చేశామన్నారు. అదేవిధంగా ముందు ముందు రోజులలో ఎవరైతే ఇంటి పన్ను చెల్లించని వారు ఉంటారో సీజ్ చేస్థామన్నారు. సకాలంలో ఆస్తి పన్నును చెల్లించినచో స్ట్రీట్ లైట్లు, రోడ్లు, డ్రైనేజీలు మంచిగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మిర్యాలగూడ పట్టణ ప్రజలందరూ ఆస్తి పన్ను బకాయిను సకాలంలో చెల్లించి మిర్యాలగూడ పట్టణ అభివృద్ధినికి తోడ్పడాలన్నారు.

## శివాజీ నగర్ కాలనీలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

### పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్, ప్రభాత సూర్య :** తొర్రూర్ డివిజన్ ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ పరిధి తొర్రూర్ డివిజన్ కమ్మగూడ శివాజీ నగర్ కాలనీలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి 3 కోట్ల 15 లక్షల వ్యయంతో సిసి రోడ్డు,బీటీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కాకుమాను సునీల్, కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, నాయకులు సామ భీమిరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, వెంకట్ రావు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఐటీఐ ఏటీసీలో షార్ట్ టర్మ్ కోర్సుల ప్రవేశాలు....





**ఆలేరు మార్చి 9 ప్రభాత సూర్య..:** ఆలేరు పట్టణంలోని ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) మరియు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లో 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా షార్ట్ టర్మ్ కోర్సుల ప్రవేశాలను రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వం వివిధ శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నదని తెలిపారు. ముఖ్యంగా సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మరియు ఐటీఐలో ప్రారంభించిన షార్ట్ టర్మ్ కోర్సులు యువతకు



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలను పెంపొందించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు తక్కువ కాలంలోనే నైపుణ్యాలు సాధించి ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి పొందే విధంగా వివిధ శిక్షణ తరగతులు చేపడుతున్నారని కాబట్టి ఉపాధి దిశగా వెళ్లాలని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ హరికృష్ణ ఐటీఐ మరియు ఏటీసీ ద్వారా అందిస్తున్న వివిధ కోర్సుల గురించి వివరించి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




## ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం....

**ఆలేరు మార్చి 9 ప్రభాత సూర్య.. :** ఆలేరు మండలం కేంద్ర బాలుర ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. .ప్రధానోపాధ్యాయురాలుగా జయశ్రీ,విద్యా శాఖ మంత్రిగా ఆకృతి,పంచాయతీ శాఖా మంత్రిగా వినోదిని, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే గా భరత్ , ఎం. పీ.గా శ్రీరాం,విద్యా కమిషనర్ గా శ్రీవాణి,కలెక్టర్ గా నందిని,అడిషనల్ కలెక్టర్ గా సమ్రీ న్, జెడ్పీ చైర్మన్ గాయత్రి,ఆర్జేడీ గా మనోజ్,డీఈఓ గా అమృత ఇలా పలువురు విద్యార్థులు వివిధ అధికార పాత్రలను పోషించారు.ఉపాధ్యాయులుగా చరణ్,లాస్య,హరిప్రియ, వెంకటేష్,నవ్య,వరుణ్, రేచల్ , ఉమేష్, సంజయ్,అర్చన,మేఘన,భవాని, హారిక,శ్రీశాంత్, కిరణ్ కుమార్,కన్నా,దీపిక,అక్షర తదితరులు పాల్గొన్నారు.అధికారులుగా ,ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

### 99 రోజుల ప్రణాళికలో ఐటీఐలో ఆధునిక కోర్సులు

### కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్ను విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ‚÷ళిటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్డ్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు. ÷-రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రస్తుతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి ఉన్నత లక్ష్యాలతో మొదలైన ఈ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ప్రతిపక్షాల వ్యూహాల వల్ల ప్రభుత్వానికి ప్రతికూలంగా మారుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తొలుత హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రశంసలు పొందింది. అయితే, ఆ తర్వాత పలు విమర్శలు ఎదుర్కొంది. తాజాగా ఖమ్మం జిల్లాలో ఆక్రమణల తొలగింపు, ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం చేపడతారని ప్రచారం జరుగుతున్న కూల్చివేతలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ఆక్రమణలు తొలగించడం చట్టబద్ధమే అయినప్పటికీ, బాధితుల ఆవేదనను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నాయి. పేదల

## 12 లక్ష్యం మంచిదే.. కానీ వ్యూహంలోనే లోపమా?

ఇళ్లను కూల్చుతున్నారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లడం కాంగ్రెస్ వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది. ఏ ప్రభుత్వానికైనా ఆక్రమణల తొలగింపు అనేది కత్తిమీద సాము వంటిది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా, మానవీయ కోణాన్ని విస్మరించడం వల్ల సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగితే, అది దీర్ఘకాలంలో ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుంది. ఖమ్మంలోనూ, హైదరాబాద్ మూసీ తీరంలోనూ బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి ప్రతిపక్ష నేతలు అండగా నిలవడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా ఉంది. అంటే, ప్రభుత్వం చేస్తున్న పని కంటే దానిపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారమే ఎక్కువగా వినిపిస్తోంది. ప్రభుత్వం తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో వెనుకబడిందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. కూల్చివేతలకు ముందే పునరావాస ప్యాకేజీలను ప్రకటించి, ప్రజలతో మమేకమై ఉంటే ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదు. కానీ, యంత్రాలతో నేరుగా రంగంలోకి దిగడం వల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వం అస్త్రాలను అందించినట్లయింది. ప్రభుత్వ యంత్రాంగం , రాజకీయ విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తారు, కానీ రాజకీయ నేతలు ప్రజల నాడిని పట్టుకోవాలి. మూసీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం కంటే, కూల్చివేతల వార్తలే ఎక్కువగా హైలైట్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే. ముందుముందు కీలక ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకోవాలి. కేవలం కూల్చివేతలు అనే ముద్ర పడకుండా, పునర్నిర్మాణం, సుందరీకరణ అనే సానుకూల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా మెరుగైన పరిహారం ఇచ్చి, వారిని ఒప్పించిన తర్వాతే చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. లేనిపక్షంలో, ఈ కూల్చివేతల వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ రాజకీయ మూల్యాన్ని మిగిల్చే ప్రమాదం ఉంది.

## సైలెంట్ మూడ్ లోకి అసంతృప్తినేతలు

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు ఒక వింతైన, అద్భుతమైన "శాంతియుత" వాతావరణం నెలకొంది. నిన్నటి వరకు గొంతు చించుకుంటూ, రేవంత్ రెడ్డి నిర్ణయాల మీద రచ్చ చేసిన 'ఫైర్ బ్రాండ్' నేతలంతా.. ఇప్పుడు ఎక్కడో లోతైన ధ్యానంలోకి వెళ్ళిపోయారు. రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక్క 'రాజ్యసభ' నిర్ణయంతో, ఈ సీనియర్లందరికీ అకస్మాత్తుగా 'మౌన వ్రతం' పట్టినంత జ్ఞానోదయం కలిగింది!గతంలో కాంగ్రెస్ అంటే "ఢిల్లీ వెళ్లాలి, ఫిర్యాదు చేయాలి, వేచి చూడాలి" అనే సామెత ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తెలంగాణ కాంగ్రెస్ దగ్గరకు వచ్చేసరికి "హైకమాండ్" అంటే సాక్షాత్తు రేవంత్ రెడ్డేనని పార్టీ నేతలందరూ సర్దిపై చేసేసుకున్నారు. వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపి, "ఢిల్లీలో నా మాటే శాసనం" అని రేవంత్ తన మార్క్ పాలిటిక్స్‌తో స్పష్టమైన మెసేజ్ ఇచ్చేశారు. ఇంకేముంది? సీనియర్లందరూ తమ అసమ్మతి ఫైళ్లను అటక మీద పెట్టేసి, ఏసీ గదుల్లో కూర్చొని "రేవంత్ జిందాబాద్" అంటూ కంఠాపాఠం మొదలుపెట్టారు. ఎప్పుడూ ఏదో ఒక సంచలనం సృష్టించే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలు సైతం, ఇప్పుడు "నోరు మెదపకపోవడమే మంచిది" అన్న యోగాసనంలో ఉన్నారు. తెర వెనుక వ్యూహాలు పన్నిన నేతలు కూడా, రేవంత్ చక్రవ్యూహం ముందు తాము కేవలం 'పావులమే' అని గుర్తించినట్టున్నారు. ఇప్పుడు వారికి రెండు ఆప్షన్లే ఉన్నాయి:రేవంత్ పాలనను ఆకాశానికి ఎత్తేస్తూ, మీడియా మైకుల ముందు 'స్తుతి' పాడటం. ఈ రెండింటిలో ఏది ఎంచుకున్నా, వారి రాజకీయ భవిష్యత్తుకు రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందన్నది లోకల్ టాక్. ఒకప్పుడు గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు రేవంత్ సారథ్యంలో 'కార్పొరేట్ కంపెనీ'లా మారిపోయింది. టార్గెట్స్ రీచ్ అవ్వండి, లేదంటే ప్రమోషన్లు ఆగిపోతాయ్ అన్నట్టుగా ఆయన డీల్ చేస్తుంటే, సీనియర్లు అవాక్కవుతున్నారు. రేవంత్ రెడ్డి తీసుకుంటున్న దూకుడు నిర్ణయాలకు ఢిల్లీ అధిష్టానం కూడా 'యెస్ బాస్' అనక తప్పడం లేదు. మొత్తానికి తెలంగాణ కాంగ్రెస్‌లో 'కలహాల' కాలం ముగిసి, 'రేవంత్ శకం' మొదలైంది. అసమ్మతి నేతలు ఇప్పుడు "మాకు అసంతృప్తి లేదు.. కేవలం విశ్రాంతి తీసుకుంటున్నాం" అని చెప్పుకోవడమే ఇప్పుడున్న ఏకైక మార్గం!

## ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

### పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల

అమరావతి: కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు.

**అజహరుద్దీన్ ను హడావుడిగా మంత్రిని చేశారు. ఆరు నెలల్లో ఎమ్మెల్యేగానో ఎమ్మెల్సీగానో ఎంపిక కావాలి. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ వద్ద దానికి సంబంధించిన ప్లాన్ ఏ లేదా ప్లాన్ బీ ఏదీ ఉన్నట్లుగా కనిపించడం లేదు. మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత గవర్నర్ కోటాలో ఆయన పేరును ఎమ్మెల్సీకి సిఫారసు చేశారు. విషయం కోర్టులో ఉండటంతో.. ఇంత వరకూ గవర్నర్ నిర్ణయం తీసుకోలేదు. పైగా కొత్త గవర్నర్ వస్తున్నారు.**



ఆయన కూడా నిర్ణయం తీసుకోకపోతే అజహర్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. మైనారిటీ కోటాలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజహర్, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలల లోపు ఏప్రిల్ 30, 2026 నాటికి అసెంబ్లీ లేదా కౌన్సిల్ సభ్యుడిగా ఎంపిక కావాల్సి ఉంది. ఈ ప్రక్రియలో ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులు ఆయన మంత్రి పదవిని సందిగ్ధంలో పడేశాయి. అజహరుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తూ ప్రభుత్వం గతంలోనే సిఫారసు చేసింది. అయితే, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన పేర్లను గవర్నర్ తిరస్కరించడంపై దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉండటంతో, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అజహర్ నియామకంపై నిర్ణయం తీసుకోలేకపోయారు. ఇప్పుడు కొత్త గవర్నర్ రాకతో ఈ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

సిద్ధంగా ఉన్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం వంటి ప్రత్యామ్నాయాలు చర్చకు వచ్చినా, అక్కడ ఎన్నికల నిర్వహణకు సమయం సరిపోదు. రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న మరో ఆసక్తికరమైన చర్చ ఏమిటంటే.. ఒకవేళ ఏప్రిల్ 30లోగా ఎమ్మెల్సీ పదవి దక్కకపోతే, అజహర్ మంత్రి పదవికి రాజీనామా చేసి, మళ్ళీ ఒకటి రెండు రోజుల తర్వాత తిరిగి ప్రమాణ స్వీకారం చేయడం. దీనివల్ల ఆయనకు మరో ఆరు నెలల గడువు లభిస్తుంది. అయితే, ఇలా చేయడం వల్ల ప్రభుత్వం తీవ్రమైన విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పైగా, సుప్రీంకోర్టు గతంలో ఇటువంటి పదే పదే ప్రమాణ స్వీకారాలను

## అజార్‌కు పదవీ గండం

ప్రస్తుతానికి గవర్నర్ కోటానే ప్లాన్ ఎగా భావిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్ వద్ద ప్లాన్ బిపై స్పష్టత లేకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఒకవేళ కోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే, ఎమ్మెల్యే కోటాలో ఉన్న ఎమ్మెల్సీలలో ఒకరిని రాజీనామా చేయించి ఆ స్థానంలో అజహర్‌ను పంపే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే, సిట్టింగ్ ఎమ్మెల్సీలు ఎవరైనా తమ పదవిని వదులుకోవడానికి తప్పుబట్టిన ఉదంతాలు ఉండటంతో, ఈ నిర్ణయం తీసుకుంటే పరువు పోయే ప్రమాదం ఉందని సీనియర్లు హెచ్చరిస్తున్నారు. మైనారిటీ ప్రాతినిధ్యం కోసం హడావుడిగా అజహర్‌ను మంత్రిని చేసిన రేవంత్ రెడ్డి సర్కారు, ఇప్పుడు ఆయనను చట్టసభలకు ఎలా పంపాలనే విషయంలో సరైన ప్రణాళిక లేకపోవడంతో చిక్కుల్లో పడింది.

## అమ్మకానికి పాత వాహనాలు



తెలంగాణలో పాతబడిన వాహనాలపై ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. కాలుష్యం పెరగడం, రోడ్లపై ప్రమాదాలు ఎక్కువవడం వంటి సమస్యలకు పాత వాహనాలు ఒక కారణంగా మారుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని పూర్తిగా మార్చాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు మాన్యువల్‌గా జరిగే తనిఖీలకు బదులుగా పూర్తిగా సాంకేతిక ఆధారిత వ్యవస్థను తీసుకురావాలని తెలంగాణ రవాణాశాఖ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. మొత్తం 37 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక స్టేషన్ ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో అదనంగా మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి కానుంది. ఇప్పటివరకు మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు చేసే తనిఖీలపై అనేక విమర్శలు ఉన్నాయి. కొన్నిసార్లు పూర్తిస్థాయి పరీక్షలు లేకుండానే ఫిట్‌నెస్ పత్రాలు జారీ అయ్యేవని ఆరోపణలు వచ్చాయి. దీంతో రోడ్లపై సరిగా పనిచేయని వాహనాలు తిరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ సమస్యను పూర్తిగా నివారించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త విధానంలో వాహనదారులు ముందుగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సమయాన్ని బుక్ చేసుకోవాలి. ఆ తర్వాత వాహనాన్ని టెస్టింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లాలి. అక్కడ అత్యాధునిక పరికరాలతో వాహనాన్ని పరీక్షిస్తారు. అన్ని పరీక్షల్లో వాహనం సరైన ప్రమాణాలు కలిగి ఉందని తేలితే కంప్యూటర్ వ్యవస్థే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. మొత్తం ప్రక్రియ చాలా తక్కువ సమయంలో పూర్తయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నారు. ఈ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇప్పటికే భారీ నిధులను మంజూరు చేసింది. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.296 కోట్లతో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ విధానం అమల్లోకి వస్తే వాహనాల తనిఖీల్లో పారదర్శకత పెరగడంతో పాటు రోడ్లపై తిరిగే వాహనాల స్థితి కూడా మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా కాలుష్యాన్ని నియంత్రించడం, ప్రమాదాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ కొత్త వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.



## 40 డిగ్రీలు దాటేసిన ఎండలు

ఖమ్మం: తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు మండిపోతాయని.. వడ గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మట్నదటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటు చాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని చెప్పారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఆకాశం పూర్తిగా నిర్మలంగా ఉండటం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిని తాకుతుందని.. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తీవ్రమైన ఉక్కపోత, వేడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ సమయంలో బయటకు రాకుండా ఉంటేనే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తెలంగాణలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండ ప్రభావం మరీ ఎక్కువగా ఉండనుందని చెప్పారు.

## నాటకాలు,. కళలు అంతరించిపోతున్నాయి , వాటిని పునరుజ్జివింప చెయ్యాలి

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

మిర్యాలగూడ , మార్చి 9:– (ప్రభాత సూర్య) : సంస్కృతి, కళలు అంతరించి పోతున్నాయని కళలు, సాహిత్యం, జానపదాలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి స్థానిక కళభారతి ఆడిటోరియంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటక, పద్య నాటిక, సాంఘిక నాటక నృత్యోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరానికి నాటి కళల, సాంస్కృతిక విషయాలు తెలిసేలా విశధికారించాలని కోరారు. కళలను పునరుజ్జివింప చేయాలని కోరారు. కళల అభివృద్ధికి పాటుపడుతున్న కళాకారులను అభినందించారు. దశలవారీగా అన్ని హంగులతో ఆడిటోరియం నిర్మించామన్నరు. సూర్యాపేట, నల్లగొండ ఆడిటోరియం సక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ వారికి నిర్వహణ బాధ్యత ఇచ్చామ్మన్నారు. మునిసిపల్ గాని ప్రభుత్వం గాని నిర్వహించాలని శాఖ డైరెక్టర్ ను కోరుత్తామ్మన్నారు. ఏ ఉద్దేశ్యంతో నిర్మించామో



ఆ ఉద్దేశ్యం పూర్తి చేయాలని కోరారు. అన్ని హంగులు సమకూర్చేందుకు కోటి రూపాయలు కేటాయించామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమీషనర్ జి.శ్రీనివాస్ మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు పి. రామావతారం, పులి కృష్ణమూర్తి, కోశాధికారి పి. వెంకటలక్ష్మినారాయణశర్మ, ఆంజనేయశర్మ, రోశయ్యచౌదరి, శ్రీనివాస్ నాయుడులు పాల్గొన్నారు. నవజ్యోతి కళా మండలి జడ్చర్ల మహబూబ్నగర్ వారిచే కల్యాణ మండోదరి పద్యనాటకం ప్రదర్శించారు.



అదేవిధంగా రాంచందరారావు రచించిన నాటకాల పుస్తకాలను ఆవిష్కరించారు. కళాకారులకు మేమెంటోలు సమర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు , అధ్యక్షులు రామావతారం, కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, ఆంజనేయశర్మ, రోశయ్య చౌదరి, శ్రీనివాస్ నాయుడు, పాల్గొన్నారు.



# వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

## ఈగిల్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి సంచలన విషయాలు



హైదాబాద్,మార్చి9: తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడటంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా మెఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 2 బ్రోమో–4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో–1 ఫెనైల్–1 ప్రోపనోన్ అనే కెమికల్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్లు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అ÷–దదె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్ థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమిత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## వివాదాలకు నేను దూరం

### పార్టీ ప్రయోజనాలే ముఖ్యం

### మీడియాతో వేం నరేందర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి9: తాను వివాదాలకు దూరమని రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద వేం నరేందర్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీ ప్రయోజనాలే తన ప్రయోజనాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా చేయగలిగింది చేస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌తో తనకు స్నేహం ఉందని చెప్పారు. అయితే సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నారు. తనకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఇష్టమని పేర్కొన్నారు. ఇన్ని రోజులు తన పని.. పద్ధతి ఒకలా ఉండేదని.. ఇకపై మరోలా ఉంటుందన్నారు. రాజ్యసభకు అవకాశం కల్పించిన పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు ఎన్నికైనట్లుగా తాను ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నానని చెప్పారు. 2004 నుంచి 2009 వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుంచి పార్లమెంట్ వేదికగా పని చేయబోతున్నానని తెలిపారు. తెలంగాణ సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభలో పోరాడతానని వేం నరేందర్ రెడ్డి వెల్లడించారు.

## నకిలీ మందుల విక్రయంపై కఠిన చర్యలు

### మెడికల్ షాపులకు డిసిఎ ఎస్ఎంసె అలర్ట్

హైదరాబాద్,మార్చి9: నాణ్యతలేని మందుల విక్రయాన్ని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీసీఏ ఆధ్వర్యంలో బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులకు వెంటనే సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా నాణ్యతలేని, అనుమానాస్పద మందులు గుర్తించిన వెంటనే అన్ని మెడికల్ షాపులకు ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్ పంపిస్తున్నారు. దీంతో ఆ మందుల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని మెడికల్ షాపులకు సూచనలు అందుతాయి. ప్రజలకు హానికరంగా మారే మందులు మార్కెట్‌లో అమ్మకుండా ముందుగానే అడ్డుకోవడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. నాణ్యతలేని మందులు అమ్మడం వల్ల రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టింది. ఈ కొత్త వ్యవస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను ప్రభుత్వం అనుసంధానం చేస్తోంది. ఒకసారి అలర్ట్ జారీ అయిన వెంటనే ప్రతి ఫార్మసీకి సమాచారం చేరేలా డిజిటల్ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఔషధాల నాణ్యత, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టి మందుల నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసేలా డీసీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## ఎసిబి వలలో చిక్కిన పోలీసులు

### లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,మార్చి9 : సైబర్ క్రైం కేసులో అరెస్టు చేయకుండా ఉండడానికి ఫిర్యాదుదారుడు నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు ఆర్ఎస్సైలు ఏసీబీకి చిక్కారు.మల్కాగిజిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీ నగర్ సైబర్‌క్రైం పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎస్సైలు ప్రమోద్ గౌడ్ , జటావత్ బాబు నాయక్ సోమవారం రూ. లక్ష లంచం తీసుకుంటుండంగా పట్టుబడ్డారు. ఎల్‌బీ నగర్ చౌరస్తాలో ఎస్సై జటావత్ బాబు ఈ డబ్బును తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో దాడుల నిర్వహించి పట్టుకున్నారు. లక్ష రూపాయల నగదును పట్టుకుని ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా విధుల ఉల్లంఘులకు పాల్పడి లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ శాఖ సూచించింది. సోషల్ మీడియా నంబర్ 9440446106 అనే వాట్సప్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించింది.

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందే

### దక్షిణమధ్య రైల్వే జిఎంకు బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్: బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీ బొయినపల్లి వినోద్‌కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌బాబు సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సోమవారం భేటీ అయ్యారు. కాజీపేట రైల్వే డివిజన్ తో పాటు స్థానికులే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ కావాలని 40 ఏళ్ల నుంచి డిమాండ్ ఉందని, అయితే కేంద్రం పదేళ్ల క్రితం వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం ప్రకటన చేసిందని తెలిపారు. స్థానిక నాయకులు ఈ ప్రాంత రైతులతో మాట్లాడి తక్కువ ధరతో భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని వివరించారు. అయితే ఫ్యాక్టరీలో స్థానికులకు కాకుండా ప్రైవేట్ వారిచే పనులు చేస్తున్నట్టు జీఎం పేర్కొన్నారని, స్థానికులకు అవకాశమివ్వాలని కోరినట్లు వారు వెల్లడించారు. కాజీపేట రైల్వే డివిజన్ విషయం రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంటుందని జీఎం వివరించారని తెలిపారు. ఊాతూర్‌లో స్థానికులకు ఇచ్చిన విధంగా కాజీపేటలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ షా ఇద్దరు వ్యక్తుల బలి

మంచిర్యాల: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేటలో విషాదం నెలకొంది. ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోల్ బంక్ నుంచి ఎత్తైన ఇనుప స్టాండ్ ను తీసుకెళ్లే క్రమంలో మెయిన్ లైన్ విద్యుత్ తీగలు స్టాండ్ కు తగలడంతో ఇద్దరు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. మృతులు మాదాపూర్‌కు చెందిన చల్ల లక్ష్మీనారాయణ ( 45 ), వెల్గనూర్‌కు చెందిన చందనగిరి నాగరాజు(40) గా గుర్తించారు. ఇరువురు స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. ఇద్దరి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బంకు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, నష్ట పరిహారం అందించాలని కోరుతూ మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సై తహసీనుద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి వివరాలు సేకరించారు.

## వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807

### లోక్‌సభలో కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 9 : దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాలరైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

## లిక్కర్ కన్నా సారాయే బెటర్

### గతంలో లాగా సారా దుకాణాలు తెరవాలి

### జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

హైదరాబాద్,మార్చి : జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బాంబు పేలుస్తానని అన్నారు. సచివాలయం ఎదుట మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సారా దుకాణాలు ఓపెన్ చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరుతానని అన్నారు. గతంలో సారా తాగిన వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అన్నారు. సారా తాగి 115 సంవత్సరాల పాటు బ్రతికిన జనం, ఇప్పుడు లిక్కర్ తాగి 80 ఏళ్లకే చనిపోతు న్నారని పేర్కొన్నారు.సైంటిఫిక్ గా సారా ఆరోగ్యానికి హానికరం కాదని,ఇటీవల కొన్ని రాష్టాలు సారా దుకాణాలు ప్రారంభించారని గుర్తు చేశారు.మధ్యప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాలలో ప్రభుత్వాలు అధికారికంగా సారా దుకాణాలను నడుపుతున్నారని వివరించారు. వచ్చే బ్జడెట్ అసెంబ్లీ సమావేశాల్లో జీరో అవర్లో సారా దుకాణాల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు.

## నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

### ఉద్యోగ నోటిఫికేషన్లపై హామీలకు దిక్కేది

### అసెంబ్లీలో అన్ని సమస్యలపైనా నిలదీస్తాం



నిజామాబాద్,మార్చి9: ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలిలో కలిసింది. అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అభాసుపాలయ్యింది. రెండున్నరేండ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఎండమావిగా మారాయని మాజీమంత్రి,, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. వీటన్నటిపైనా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంగడతామని అన్నారు. ఉద్యోగాల కల్పన, హామీలను నిలదీస్తామని అన్నారు. అయితే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్దంగా లేదని అర్థం అవుతోందన్నారు. నిరుద్యోగులు రెండున్నరేండ్లుగా కండ్లుకాయలు కాసేలా ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమను నమ్మించి మోసం చేసిందంటూ నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. హామీ మేరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు. ఇదిలావుంటే పోలీస్‌శాఖలో తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని 'పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ' డిమాండ్ చేస్తున్నది. భారీగా నిరసలకు పిలుపునిచ్చింది. భారీ ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఇప్పటికే ఆవిష్కరించింది. వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని, జీవో 46ను రద్దు చేయాలని, లాంగ్‌జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలనే ప్రధాన డిమాండ్లతో నిరసన చేపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ ఉద్యోగార్థులకు అలవిగాని హామీలు ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం కర్ణాటక తరహాలో ఉద్యమిస్తామని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. జనరల్ ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ నిరుద్యోగ జేఏసీ' ఆధ్వర్యంలో 13న నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనందున నిరుద్యోగ మార్చ్‌కు భారీగా నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 13న అసెంబ్లీ ముట్టడితోపాటు, టీజీపీఎస్సీని కూడా ముట్టిస్తామని నిరుద్యోగ జేఏసీ నాయకులు ప్రకటించారు. ఏడాదికి ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో, బడ్జెట్ సమావేశాలలోపు అన్నిశాఖల్లో ఉన్న ఖాళీలతో మరో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. 2024 ఆగస్టులో అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితంలా మారిపోయిందని మండిపడ్డారు. ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వస్తాయని ఆశించారని, నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో కోచింగ్ సెంటర్లలోనే సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో డబ్బులు పంపేందుకు కూడా తల్లిదండ్రులు సంకోచిస్తున్నారని, స్వగ్రామాలకు వెళ్తే తలెత్తుకొని తిరిగే పరిస్థితి లేదని నిరుద్యోగులు వాపోతున్నారు.

## భారతీయులను రప్పించే ప్రక్రియ కొనసాగుతోంది: కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి: పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి రప్పించే ప్రక్రియ కొనసాగుతోందని పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పలు చోట్ల నుంచి 50 విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. గత 2 రోజుల్లో 100 సర్వీసుల్లో ప్రయాణికులను తరలించినట్లు వెల్లడించింది. దుబాయ్, అబుదాబి, రస్ అల్ ఖైమా, ఫుజైరా, మస్కట్, జెడ్డాల నుంచి విమానాలు సురక్షితంగా నడిచాయని ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా విమానాశ్రయాల్లో పరిస్థితులు, సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా విమానాలు నడుస్తున్నట్లు పేర్కొంది.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.